# క్యాంపస్‌లో రహస్య టాస్క్‌ఫోర్స్

- ఈగల్ విభాగం పోలీసు అధికారుల సహకారంతో ఏర్పాటు
- విద్యార్థుల నడవడిపై ప్రత్యేక నిఘా
- డ్రగ్స్ నియంత్రణకు కార్యాచరణ

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** విద్యాసంస్థల్లో, ముఖ్యంగా ఇంజనీరింగ్ కళాశాలల్లో మత్తు పదర్థాల వినియోగాన్ని నియంత్రించేందుకు యూనివర్సిటీలు నడుంబిగించాయి. ఉస్మానియా, జేఎన్‌టీయూ క్యాంపస్‌లలో ఈగల్ అధికారుల సహకారంతో రహస్య టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతీ క్యాంపస్‌లో 5 నుంచి 10 బృందాలను ఏర్పాటు చేసి, అవి విద్యార్థుల నడవడి, ప్రవర్తనను గోప్యంగా గమనిస్తాయి. ఈ బృందాల్లో ఎంపిక చేసిన విద్యార్థుల వివరాలు పూర్తి గోప్యతతో ఉంచుతారు. వసతి గృహాల్లో నివాసం ఉంటున్న విద్యార్థుల ప్రవర్తనను కూడా ప్రత్యేకంగా గమనించనున్నా రు. తరచుగా గైర్హాజరవుతున్న విద్యార్థులపై నిఘా ఉంచి, వారి ప్రవర్తనలో మార్పులు కనిపిస్తే తల్లిదండ్రులతో మాట్లాడతారు. ఎటువంటి అనుమానాస్పద ప్రవర్తన కనిపించినా, మొదట కౌన్సెలింగ్ ద్వారా మార్గనిర్దేశం చేస్తారు. శిక్షించే విధానాన్ని కాకుండా, ముందుగా విద్యార్థులను సరైన మార్గంలో తీసుకెళ్లే ప్రయత్నంగా ఈ చర్యలు ఉండబోతున్నాయి. అనుమానం వచ్చిన వారిపై నిఘా ఉంచి గంజాయి తీసుకుంటున్నారా? విక్రయిస్తున్నా రా? వంటి అంశాలను నిర్ధారించుకుని చర్యలు చేపడతారు. విద్యార్థులకి భద్రమైన, మత్తు పదార్థాల లేని విద్యా వాతావరణం కల్పించాలన్నదే ఈ చర్యల అసలు ఉద్దేశ్యం. అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఈ చర్యల అమలు బాధ్యత ఆయా కళాశాలల యాజమాన్య ప్రతినిధులకు అప్పగించనున్నారు. వీసీలు, రిజిస్ట్రార్‌లు పర్యవేక్షణ బాధ్యతలు చేపడుతున్నారు.

EAGLE
Elite Action Group
For Drug Law Enforcement

# రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారిని గౌరవించుకోవాలి



నిరసన ప్రదర్శనలో రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి: రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంటుందని జేఎన్‌టీయూ రెక్టార్ డా. కె.విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె.వెంకటేశ్వరరావు అన్నారు. జేఎన్‌టీయూ ఎస్‌సీ, ఎస్‌టీ సెల్ ఆధ్వర్యంలో గురువారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడి, ఐపీఎస్ అధికారి వై.పురాణ్‌కుమార్ ఆత్మహత్య ఉదంతాల నేపథ్యంలో 'ర్యాలీ ఫర్ ట్రూత్ అండ్ అకౌంటబులిటీ' పేరుతో శాంతియుతంగా ప్రదర్శన నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి క్యాంపస్‌లో తిరుగుతూ ప్రధాన ద్వారం వద్దకు చేరుకున్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డైరెక్టర్లు డా. బి.బాలునాయక్, డి.వసుమతి, ఎం. సుష్మా, ఈ.రాంజీ, సైదానాయక్, విద్యార్థి సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

**JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD**
**KUKATPALLY, HYDERABAD, TELANGANA STATE**

**NOTIFICATION**
**XIV - CONVOCATION**

వెలుగు

The XIV - Convocation of the JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD (JNTUH) is proposed to conduct in the month of **December 2025**. In this connection, the candidates who are eligible for the award of under graduate, Post graduate and Doctorate Degree during the academic year 2024-25 are advised to apply on or before **30 Nov 2025**.

The eligible candidates are hereby informed to visit the Convocation Registration Portal https://studentservices.jntuh.ac.in/XIVconvocation and submit the application through online from **17 Oct 2025 to 30 Nov 2025**. Those who have applied for the degree in the Pre-convocation mode need not apply again for this Notification. The application fee of Rs. 1,000/- should be paid through online mode only. For more details, refer the mentioned Registration Portal. Help desk is available at the Student Service Section of Directorate of University Examinations, TBI Building, Ground Floor, JNTUH Campus (Helpline No. 8008103825/9491293135) during working hours (i.e., 10:30 AM to 5:00 PM, on all working days). The Degree Certificates of all the Bachelor Courses and Master Courses, will be sent only by registered post to the individual Addressee as mentioned in the online application. Only Gold Medal recipients and Ph.D. Degree Awardees are permitted to receive their degrees in person at the Convocation. The provisional list of Gold Medal recipients for the academic year 2024-25 will be placed in the JNTUH website (www.jntuh.ac.in) on 31 Oct 2025.

DATE: 17/10/2025

Sd/-
REGISTRAR

DIPR R.O. No.9365-PP/CL/ADVT/1/2025-26 Date: 16-10-2025




# క్యాన్సర్‌పై సమరం

## జేఎన్టీయూలో విద్యార్థుల స్ఫూర్తిదాయక కార్యక్రమం

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : క్యాన్సర్ ఒకరి జీవితంలో అంతం కాదు, అదొక అధ్యాయం మాత్రమేనని జేఎన్టీయూహెచ్ విద్యార్థులు సమిష్టిగా సందేశమిచ్చారు. ఎముక క్యాన్సర్తో 2015లో మరణించిన తమ సహ విద్యార్థి విలాస్ జ్ఞాపకార్థం, వర్సిటీలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విద్యార్థులు 'విలాస్-2025' పేరిట క్రీడా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు క్యాన్సు అవగాహన ర్యాలీ చేపట్టారు. క్యాన్సు పోరాటంలో ధైర్యమే ముఖ్యమని, అది జీవితాన్ని నిర్దేశించకూడదని నినదించారు. ఈ కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ కె.హెచ్. ఫణి శ్రీ, డాక్టర్ కె. నాగ సుజాత, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం జరిగిన క్రికెట్, వాలీబాల్, త్రోబాల్ పోటీలలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విలాస్కు క్రీడా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం ద్వారా స్నేహితుడిని స్మరించుకుంటూనే, సమాజంలో క్యాన్సు అవగాహన కల్పించడం అభినందనీయం.

# జేఎన్టీయూలో నిరసన హోరు

**సీజేఐపై దాడి, ఐపీఎస్ అధికారి ఆత్మహత్యపై తీవ్ర ఖండన**

కేపీహెచ్బీ కాలనీ,మనం న్యూస్ : భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బి. ఆర్. గవైపై జరిగిన దాడి, ఐపీఎస్ అధికారి వై. పురాణ్ కుమార్ ఆత్మహత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుండగా, ఈ ఘటనలపై జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూహెచ్) తీవ్రంగా స్పందించింది. వర్సిటీ ఎస్సీ/ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో 'ర్యాలీ ఫర్ ట్రూత్ అండ్ అకౌంటబిలిటీ' పేరుతో శాంతియుత ర్యాలీ నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేసింది.వర్సిటీ ప్రధాన ద్వారం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాజ్యాంగ పదవులలో ఉన్నవారిని గౌరవించాలని, ఇలాంటి క్రమశిక్షణారాహిత్య చర్యలు తీవ్రంగా ఖండించదగినవని జేఎన్టీయూహెచ్ రెక్టార్ కె. విజయ కుమార్ రెడ్డి అన్నారు. ఐపీఎస్




అధికారి మరణానికి దారితీసిన పరిస్థితులపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.సీజేఐపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకూడదని రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ ఘటనలు రాజ్యాంగ విలువలకు అవమానకరమని, ప్రతి పౌరుడు ఆందోళన చెందాలని అడ్మిషన్స్ డైరెక్టర్ బి. బాలు నాయక్ అన్నారు.ఓ న్యాయవాది సీజేఐపై దాడి చేయడం దిగ్భ్రాంతికరమని, ఇది రాజ్యాంగ విరుద్ధమని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. ఐపీఎస్ అధికారి కుటుంబానికి న్యాయం చేయాలని, ఈ పరిస్థితులకు కారణమైన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ/ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. క్రాంతి కిరణ్, విశ్వవిద్యాలయ డైరెక్టర్లు డాక్టర్ డి. వసుమతి, డాక్టర్ ఎం. సుషమ, డాక్టర్ ఇ. రాంజీ, డాక్టర్ ఎల్. సైదా నాయక్ పాల్గొన్నారు.

# JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD

## KUKATPALLY, HYDERABAD, TELANGANA STATE

**NOTIFICATION**

## XIV - CONVOCATION

The XIV - Convocation of the JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD (JNTUH) is proposed to conduct in the month of **December 2025**. In this connection, the candidates who are eligible for the award of under graduate, Post graduate and Doctorate Degree during the academic year 2024-25 are advised to apply on or before **30 Nov 2025**.

The eligible candidates are hereby informed to visit the Convocation Registration Portal **https://studentservices.jntuh.ac.in/XIVconvocation** and submit the application through online from **17 Oct 2025 to 30 Nov 2025**. Those who have applied for the degree in the Pre-convocation mode need not apply again for this Notification. The application fee of Rs. 1,000/- should be paid through online mode only. For more details, refer the mentioned Registration Portal. Help desk is available at the Student Service Section of Directorate of University Examinations, TBI Building, Ground Floor, JNTUH Campus (Helpline No. **8008103825/9491293135**) during working hours (i.e., 10:30 AM to 5:00 PM, on all working days). The Degree Certificates of all the Bachelor Courses and Master Courses, will be sent only by registered post to the individual Addressee as mentioned in the online application. Only Gold Medal recipients and Ph.D. Degree Awardees are permitted to receive their degrees in person at the Convocation. The provisional list of Gold Medal recipients for the academic year 2024-25 will be placed in the JNTUH website (**www.jntuh.ac.in**) on **31 Oct 2025**.

Sd/-

**REGISTRAR**

DATE: 17/10/2025

DIPR R.O.No.724-PP/CL-AGENCY/ADVT/1/2025-26 Dt:16.10.2025

నవభూమి

# సీజేఐపై దాడి, ఐపీఎస్ ఆత్మహత్యపై జేఎన్‌టీయూహెచ్ ఆవేదన

- సత్యం జవాబుదారీతనం కోసం యూనివర్సిటీలో ర్యాలీ
- విద్యార్థులు, సిబ్బంది శాంతియుత ప్రదర్శన







**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 16 :** భారత ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గవైపై జరిగిన దాడిని ఖండిస్తూ, అలాగే ఐపీఎస్ అధికారి వై. పురాణ్ కుమార్ అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ఎస్సీ , ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ ఫర్ ట్రూత్ అండ్ అకౌంటబిలిటీ (సత్యం జవాబుదారీతనం కోసం ర్యాలీ) పేరుతో శాంతియుత ప్రదర్శన నిర్వహించారు.

యూనివర్సిటీ క్యాంపస్ ప్రధాన ద్వారం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది. అక్కడ విద్యార్థులు, సిబ్బంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూహెచ్ రెక్టార్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం వంటి రాజ్యాంగ పదవులలో దేశానికి సేవ చేస్తున్న ప్రతి ఒక్కరినీ గౌరవించాలని అన్నారు. ఇటువంటి క్రమశిక్షణా రాహిత్య చర్యలు తీవ్రంగా ఖండించదగినవని ఆయన పేర్కొన్నారు. ఒక ఐపీఎస్ అధికారి అకాల మరణానికి దారితీసిన పరిస్థితులపై తన బాధను వ్యక్తం చేశారు.

జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సీజేఐపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు. అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ బి. బాలు నాయక్ మాట్లాడుతూ.. సీజేఐపై దాడిని, ఐపీఎస్ అధికారి మరణానికి దారితీసిన పరిస్థితులను తీవ్రంగా ఖండించారు. ప్రతి పౌరుడు ఈ సంఘటనల పట్ల ఆందోళన చెందాలని, ఇది రాజ్యాంగ విలువల పట్ల అవమానకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయడం, జ్ఞానాన్ని సంపాదించడం ద్వారా సవాళ్లను అధిగమించి సమాజ గౌరవాన్ని పొందాలని ఆయన సూచించారు. సీజేఐపై జరిగిన దాడిని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు కూడా తీవ్రంగా ఖండించారు. మరో న్యాయవాది సీజేఐపై దాడి చేయడం దిగ్భ్రాంతికరమని, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఐపీఎస్ అధికారి కుటుంబానికి న్యాయం చేయాలని, ఈ పరిస్థితులకు కారకులైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ ర్యాలీలో ఎస్సీ, ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. క్రాంతి కిరణ్, యూనివర్సిటీ డైరెక్టర్లు, బోధనా సిబ్బంది డాక్టర్ డి. వసుమతి, డాక్టర్ ఎం. సుషమ, డాక్టర్ ఇ. రాంజీ, డాక్టర్ ఎల్. సైదా నాయక్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నవభూమి

# విలాస్ 2025 స్మారక క్రీడా కార్యక్రమం

## క్యాన్సర్‌పై అవగాహన కల్పన

## జేఎన్‌టీయూహెచ్ (యూసీఈఎస్‌టీహెచ్)లో ఈఈఈ విద్యార్థుల చొరవ




**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 16 :** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) పరిధిలోని యూసీఈఎస్‌టీహెచ్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగం విద్యార్థులు గురువారం విలాస్ 2025 పేరుతో హాఫ్ డే స్మారక క్రీడా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 2015లో ఎముక క్యాన్సర్‌తో మరణించిన తమ డిపార్ట్‌మెంట్ పూర్వ విద్యార్థి విలాస్ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్యాన్సర్‌పై అవగాహన పెంచేందుకు ఒక ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ ఒకరి జీవితంలో ఒక అధ్యాయం మాత్రమే కావాలి, మొత్తం కథ కాకూడదు" అనే బలమైన సందేశాన్ని ఈ సందర్భంగా వారు సమిష్టిగా అందించారు. కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ కె. హెచ్. ఫణి శ్రీ, డాక్టర్ కె. నాగ సుజాత మరియు ఇతర అధ్యాపక బృందం సభ్యులు పాల్గొన్నారు. క్రికెట్, వాలీబాల్, త్రోబాల్ వంటి క్రీడల్లో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు.